విద్యార్థినిని అభినందిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

నీట్ విద్యార్థినికి అభినందన

వనపర్తి టౌన్, ఆగస్టు 1: మండలంలోని అప్పాయిపల్లికి చెందిన ప్రణతిసింగే నీట్‌లో ప్రతిభ చాటింది. గురువారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విద్యార్థినిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఆయన వెంట నర్సింహ రెడ్డి, మునీరుద్దీన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్, అశోక్, ప్రేమ్‌నాథ్ రెడ్డి, హేమంత్, రాము, రవి, శ్రీను, రమేశ్ ఉన్నారు.

ప్రతిరైతుకూ బీమా చేయించాలి

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి
- పంట నమోదు, రైతుబీమాపై సమీక్ష

కంచిరావుపల్లి పాఠశాలను పరిశీలిస్తున్న కలెక్టర్

వనపర్తి టౌన్, ఆగస్టు 1: అర్హత కలిగిన ప్రతిరైతుకూ బీమా చేయించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో వ్యవసాయ శాఖ అధికారులతో పంట నమోదు, రైతుబీమాపై సమీక్ష నిర్వహించారు. పంట నమోదు ఆఫీస్, గ్రామాల్లో ఒక చోట కూర్చొని చేయొద్దని, పొలం వద్దకు వెళ్లి రైతుతో మాట్లాడి వారి పాస్‌బుక్ ఆధారంగా పంట నమోదు చేయాలని ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతిరైతుకూ బీమా చేయించాలని, జిల్లాలో ఏ ఒక్క రైతు బీమా లేకుండా ఉండడానికి వీలు లేదన్నారు. బీమా చేయని రైతులకు నోటీసులు పంపాలన్నారు. రుణమాఫీ అందని ఫిర్యాదుదారులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

5నుంచి స్వచ్ఛదనం-పచ్చదనం

ఆగస్టు 5నుంచి 9వరకు నిర్వహించే స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ప్రిన్సిపల్ సెక్రటరీలతో కలిసి కలెక్టర్లు, జిల్లా అధికారులతో వీసీ నిర్వహించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, అటవీశాఖ అధికారి నవీన్‌రెడ్డి, డీపీవో సుధాకర్‌రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ కౌశల్ కిశోర్, ఏడీఏ శ్రీనివాస్ ఉన్నారు

పారదర్శకంగా పంట నమోదు

పెబ్బేరు, ఆగస్టు 1: జిల్లాలో పంట నమోదు కార్యక్రమం పారదర్శకంగా ఉండాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం పెబ్బేరు, శ్రీరంగాపురం మండలాల్లో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి పర్యటించారు. కంచిరావుపల్లి వద్ద క్రాప్ బుకింగ్‌ను తనిఖీ చేసి, జెడ్పీ, ప్రాథమిక పాఠశాలలను పరిశీలించారు. శ్రీరంగాపురం పీహెచ్‌సీని తనిఖీ చేసి, శ్రీరంగనాథ ఆలయాన్ని సందర్శించారు. రెండు మండలాల్లో అమ్మ–ఆదర్శ పాఠశాలల పనులను పరిశీలించారు. పీహెచ్‌సీలో తల్లిపాల ప్రాముఖ్యతను వివరించి దవాఖానలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏడీఏ శ్రీనివాస్, డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్, ప్రోగ్రాం అధికారి సాయినాథ్‌రెడ్డి, తాసీల్దారు లక్ష్మి, ఎంపీడీవో రవీంద్ర, డీఈ శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

తల్లిపాల ఆవశ్యకతపై ప్రచారం నిర్వహించాలి

పోస్టర్ విడుదల చేస్తున్న అదనపు కలెక్టర్ నర్సింగరావు

- అదనపు కలెక్టర్ నర్సింగరావు

గద్వాల, ఆగస్టు 1: జిల్లాలో తల్లిపాల ఆవశ్యకతపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అధికారులను ఆదేశించారు. గురువారం తన కార్యాలయంలో జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం తల్లిపాల వారోత్సవాల్లోని ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. మండల స్థాయిలో వైద్యశాఖ, ఏసీడీఎస్ శాఖలు సంయుక్తంగా రోజువారీ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పుట్టిన శిశువుకు గంటలోపు తల్లిపాలు పట్టించాలన్నారు. కొందరు తల్లులు ఉద్యోగరీత్యా ఇతర కారణాలతో తమ పిల్లలకు పోత పాలు పడుతున్నారని వాళ్లకు తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రచారం చేయడానికి ఆడియో, వీడియో క్లిప్స్ రూపొందించాలని తెలిపారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ అధికారిణి సుధారాణి, జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ ఫిలిం తియ్యడం అభినందనీయం

- అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్

వనపర్తి టౌన్, ఆగస్టు 1: డ్రగ్స్ రహిత సమాజం కోసం షార్ట్ ఫిలీం తియ్యడం అభినందనీయమని అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్ అన్నారు. గురువారం అదనపు ఎస్పీ కార్యాలయంలో అక్షయ రికార్డ్ స్టూడియో అధినేత మీసాల రాము అదనపు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మీసాల రాము మాట్లాడుతూ.. అదనపు ఎస్పీగా ఏడాది పూర్తయిన సందర్భంగా సన్మానించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా డ్రగ్స్, మద్యం, మత్తుకు అలవాటు పడి యువత బానిసలుగా మారుతున్నారని, జిల్లావ్యాప్తంగా అవగాహన సదస్సులు, వీడియో, టేప్ రికార్డులతో చైతన్యం చేస్తున్నామన్నారు. అనంతరం సమాజ సేవకై మీసాల రాము చేస్తున్న సేవలను అదనపు ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు నాగరాజు, రచయిత కృష్ణయ్య, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాథియన్ 50% EC, పైరెత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

కాంగ్రెస్‌పై కన్నెర్ర

- సీఎం, డిప్యూటీ సీఎం వ్యాఖ్యలపై భగ్గుమన్న మహిళా లోకం
- ఊరూరా రేవంత్, భట్టి దిష్టిబొమ్మల దహనం
- బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ డిమాండ్

వనపర్తి జిల్లా కేంద్రంలో అంబేద్కర్, రాజీవ్ చౌరస్తాలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొత్తకోట మండల కేంద్రంలో నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్

గద్వాల, ఆగస్టు 1: అసెంబ్లీలో మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిపై సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లుభట్టివిక్రమార్క చేసిన అనుచిత వాఖ్యలు మహిళలను కించపరిచే విధంగా ఉన్నాయని బీఆర్ఎస్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, బాసుశ్యామల, బాసు హనుమంతు అన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం వెంటనే బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తాలో బాసుశ్యామల, హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు అంగడి బస్వరాజ్, మోనేశ్, రాము, మక్బూల్, తిరుమల్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

వనపర్తి టౌన్, ఆగస్టు 1: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా, రాజీవ్ చౌరస్తాలో బీఆర్ఎస్ యూత్ నాయకులు, నేతలు వేర్వేరుగా సీఎం దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. అసెంబ్లీలో అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్, పట్టణాధ్యక్షుడు రమేశ్‌గౌడ్, పరంజ్యోతి, కౌన్సిలర్ రవి, నాగన్నయాదవ్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, మాణిక్యం, మహేశ్వర్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, మహిళా నాయకురాళ్లు జములమ్మ, శారద, కవిత, ఉమా, నాయకులు యుగంధర్‌రెడ్డి, జోహెబ్ హుస్సేన్, దానియేలు, బాబునాయక్, సిరివాతటి, శంకర్ , మన్నెం, విజయ్, పాషా, ఆరీఫ్, అఖిలేందర్, శ్రీను, యూత్ అధ్యక్షుడు సూర్యవంశం, గిరి, హేమంత్, భాగ్యరాజ్, సుబ్బు, అలీం, రామస్వామి, రమేశ్ తదితరులు ఉన్నారు.

ఖిల్లాఘణపురం మండలంలో..

ఖిల్లాఘణపురం, ఆగస్టు 1: మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కృష్ణనాయక్, మాజీ జెడ్పీటీసీ సామ్యానాయక్, బీఆర్ఎస్ నాయకులు మన్నెంగౌడ్, కృష్ణయ్యగౌడ్, కృష్ణయ్య, రాఘవేందర్‌రెడ్డి, చిన్న ఆంజనేయులుగౌడ్, క్యామ వెంకటేశ్, గొడుగు సత్యం, బుచ్చిబాబుగౌడ్, ఆంజనేయులుగౌడ్, బెస్త ఆంజనేయులు, చింతల శేఖర్, మల్లేశ్, వెంకటేశ్, బాలరాజు, నరేందర్, ప్రతాప్, శంకర్, మన్నెం, చెన్నయ్య, యాదగిరి, ఆదికేశవరెడ్డి, కమ్మరి కృష్ణయ్య, వెంకటాంపల్లి ఆంజిరెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

అమరచింత మండలంలో..

అమరచింత, ఆగస్టు 1: సీఎం రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నర్సింహులు గౌడ్, ప్రధాన కార్యదర్శి చిన్నబాలరాజు డిమాండ్ చేశారు. బుధవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖలను ప్రతిఒక్కరూ ఖండించాలని కోరారు. సమావేశంలో అమరచింత మాజీ సర్పంచ్ గోపాల్‌నాయిక్, బీఆర్ఎస్ రవికుమార్, అబ్రహం, షంషీర్, విజయ్, జగనాథం తదితరులు ఉన్నారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

కొత్తకోట, ఆగస్టు 1: మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై సీఎం చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పిలుపు మేరకు నిరసనలు చేపట్టకుండా బీఆర్ఎస్ నాయకులను గురువారం ఉదయం పోలీసులు అరెస్టు చేశారు. బీఆర్ఎస్ నాయకులను ఇంటి వద్ద నుంచి తీసుకెళ్లి సాయంత్రం వరకు పోలీస్‌స్టేషన్‌లో ఉంచి విడిచిపెట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు నెహ్రూ మాట్లాడుతూ గతంలో మహిళలపై ఇలాంటి సంస్కృతి గతంలో లేదని కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్‌రెడ్డి దురుసు వ్యాఖ్యలు చేస్తున్నారని, రాబోయే కాలంలో మహిళలే కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెబుతారన్నారు. అరెస్టు అయిన వారిలో వికాస్, మహేశ్, చంద్రశేఖర్, నవీన్‌కుమార్, సృజన్ తదితరులు ఉన్నారు.

బహిరంగ క్షమాపణ చెప్పాలి

అయిజ, ఆగస్టు 1 : అసెంబ్లీలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలను కించపరిచే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారని, బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని రాయిచూర్ చౌరస్తాలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేసేందుకు యత్నించగా ఎస్సై విజయ్ భాస్కర్ దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకుని బలవంతంగా పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు. కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ప్రేమలత, చిన్న, రాజు పాల్గొన్నారు.

ఆత్మకూరు మండలంలో..

ఆత్మకూరు, ఆగస్టు 1: బీఆర్ఎస్ మండల నాయకులు గురువారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నేతృత్వంలో పార్టీ అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆందోళన చేస్తున్న వారిని పోలీసులు చెదరగొట్టారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, మాజీ వైస్ ఎంపీపీ కోటేశ్వర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

గోపాల్‌పేట మండలంలో..

గోపాల్‌పేట, ఆగస్టు 1: ఉమ్మడి మండల బీఆర్ఎస్ నాయకులు గురువారం మండల కేంద్రంలో రోడ్డుపై ధర్నా చేశారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు బాలరాజు, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు శ్రావణ్‌కుమార్, మాజీ ఎంపీపీ అడ్డాకుల సంధ్య, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, మాజీ కోఆప్షన్ సభ్యుడు మతీన్, మాజీ సర్పంచ్ పద్మ, మాజీ ఎంపీటీసీ కేతమ్మ, యూత్ మండలాధ్యక్షుడు రాజేశాచారి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట మండలంలో..

కొత్తకోట, ఆగస్టు 1: పట్టణంలోని చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున చేరుకొని మాజీ జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో విశ్వేశ్వర్, కొండారెడ్డి, బాబురెడ్డి, ప్రశాంత్, శ్రీను, నాగన్నసాగర్, తిరుపతయ్య, జగన్, వహీద్, శ్రీనుజీ, బాలరాజు, బాలకృష్ణారెడ్డి, నాగవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరులో బీఆర్ఎస్ నాయకుల ధర్నా

పెబ్బేరు, ఆగస్టు 1: స్థానిక సుభాష్ చౌరస్తాలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామి, మండలాధ్యక్షుడు రాములు, బీఆర్ఎస్ నాయకుడు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘణపురంలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నేతలు

అమరచింతలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

అయిజలో సీఎం దిష్టిబొమ్మతో బీఆర్ఎస్వీ నాయకులు

పెబ్బేరులో ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం

- వనపర్తి ఎస్పీ గిరిధర్

వనపర్తి టౌన్, ఆగస్టు 1: అన్నిశాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతమైందని ఎస్పీ గిరిధర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండుసార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి ఈ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఆపరేషన్ ముస్కాన్ కోసం జిల్లాలో ఎస్సై, ముగ్గురు కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుల్‌ను ప్రత్యేకంగా కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది జూలై 1నుంచి 31వరకు ఆపరేషన్ ము స్కాన్–10 జిల్లావ్యాప్తంగా నిర్వహించగా.. 46మంది బాలకార్మికులను గుర్తించి సీడబ్ల్యూసీ ఎదుట హాజరు పర్చినట్లు చెప్పారు.

రేపటి నుంచి సప్తాహ భజనలు

మల్దకల్, ఆగస్టు 1: ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం నుంచి 10వ తేదీ వరకు ఆఖండ జ్యోతి సప్తాహ భజనలు ప్రారంభిస్తున్నట్లు ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈవో సత్యచంద్రారెడ్డి తెలిపారు. సప్తాహ భజనలను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరై ఉదయం 11గంటలకు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. శనివారం ఎల్కూర్, కుర్తిరావులచెర్వు, శేషంపల్లి, ఉల్గెపల్లి, శివపురం, ఆదివారం మల్లెందొడ్డి, బింగిదొడ్డి, చిన్న తాండ్రపాడు, మంగంపేట, పర్దీపురం, సోమవారం సంకాపురం, బిజ్వారం, పారుచర్ల, ఆరగిద్ద శంకర్‌నగర్, ఈదులగార్లపాడు, మంగళవారం పచ్చర్ల, నీలిపల్లి, సద్దలోనిపల్లి, వీరాపురం, కాటిపాకుల, బుధవారం తనగల, విఠలాపురం, పెద్దపల్లి, కాకులారం, తుమ్మిసీపల్లి, గురువారం నాగర్‌దొడ్డి, అయిజ, సాతర్ల, పాల్వాయి, సాసనూలు, శుక్రవారం తాటికుంట, అమరవాయి, మద్దెలబండ, కొంకల, జింకలపల్లె భజన మండళ్లు పాల్గొంటారన్నారు. 10వతేదీన ఉదయం 11గంటలకు కృష్ణానది నీటితో స్వామి వారు, గ్రామదేవతలకు అభిషేకం చేయడంతో సప్తాహ భజనలు పూర్తవుతాయని తెలిపారు.

వంటశాలలు నిర్మించడం సంతోషకరం

అయిజ, ఆగస్టు 1 : వంటశాలలు నిర్మించేందుకు అలయ్ స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం సంతోషకరమని డీఈవో ఇందిర అన్నారు. గురువారం మండలంలోని మేడికొండ జెడ్పీహెచ్‌ఎస్‌ను డీఈవో సందర్శించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వంటశాలలు నిర్మించేందుకు ఆర్థికంగా చేయూతనందించడం శుభపరిణామమన్నారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు సింగర్ స్మితను ఆమె అభినందించారు. కార్యక్రమంలో ఎంఈవోలు నర్సింహులు సురేశ్, సెక్టోరియల్ అధికారి హంపయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థికి సన్మానం

కొత్తకోట, ఆగస్టు 1: తెలంగాణ ఆదర్శ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న భాస్కర్ జపాన్‌లో జరిగే సకుల సైన్స్ ప్రదర్శనకు ఎంపికయ్యాడు. ఎంపికైన విద్యార్థిని గురువారం ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌చారి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. నవంబర్ 10నుంచి 16వ తేదీ వరకు జపాన్‌లో జరిగే యాత్ర విజ్ఞాన ప్రదర్శనలో పాల్గొంటారని తెలిపారు. సన్మానంలో నరేశ్‌కుమార్, నాగరాజు, చిన్నగోపాల్, రాఘవేంద్రశర్మ, కృష్ణయ్య, మంగమ్మ, సంజీవ్‌కుమార్, చిన్నరాములు, సరిత, సల్మాన్ బేగం, హేమలత, మాలిక, లక్ష్మీకళ, రాజేశ్, స్వాతి, రాధిక, శారద తదితరులు ఉన్నారు.

విద్యార్థిని సన్మానిస్తున్న అధ్యాపక బృందం

గద్వాల ఎమ్మెల్యే హైడ్రామా దేనికీ?

- బీఆర్ఎస్ నాయకుడు నాగర్‌దొడ్డి వెంకట్రాములు

మాట్లాడుతున్న నాగర్‌దొడ్డి వెంకట్రాములు

గద్వాల, ఆగస్టు 1: గద్వాల ఎమ్మెల్యే నడిపిన హైడ్రామా బీఆర్ఎస్‌నా లేక ప్రజలను వంచించడానికా అని గద్వాల బీఆర్ఎస్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు ప్రశ్నించారు. గురువారం బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సాక్షాత్తు జిల్లా మంత్రి జూపల్లి అబద్ధాలతో ఎమ్మెల్యే డ్రామాలు ముగించడం వెనుక కుట్రదాగి ఉందని.. దీనిని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని తెలిపారు. రెండు రోజుల కిందట కేటీఆర్‌ను కలిసిన బండ్ల బీఆర్ఎస్‌లోకి వస్తున్నట్లు వార్తలు పంపి కాంగ్రెస్‌ను బ్లాక్‌మెయిల్ చేయడం చూస్తుంటే ఊసరవెల్లులే ఆశ్చర్యపోతున్నాయన్నారు. ఇంతటి దిగజారుడు రాజకీయాలు ఎవరి ప్రయోజనాల కోసం చేస్తున్నాడో ప్రజలు తెలుసుకోవాలన్నారు. మంత్రి, ఎమ్మెల్యే అభివృద్ధి గురించి మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. ఎమ్మెల్యే బీఆర్ఎస్‌లో ఉన్నారా లేక కాంగ్రెస్‌లో ఉన్నారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పల్లయ్య, ప్రేమలత, అతికూర్‌రహేమాన్, మక్బూల్, ముని, చిన్న తదితరులు పాల్గొన్నారు.

సుదీర్ఘ పోరాట విజయం వర్గీకరణ

గద్వాలలో మందకృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

గద్వాలటౌన్, ఆగస్టు 1: సుదీర్ఘ పోరాట విజయం వర్గీకరణ అని ఎమ్మార్పీస్ నాయకులు కొనియాడారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం వేడుకలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మందకృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు రాజేశ్, అశోక్, మోష, కుర్మన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

30 ఏండ్ల పోరాట ఫలితం ఫలించింది

వడ్డేపల్లి, ఆగస్టు 1 : మాదిగ బిడ్డల 30 ఏండ్ల పోరాట ఫలితం ఫలించిందని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి దండోరా భీమన్న అన్నారు. మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ నాయకులు, పటాకులు కాల్చి, స్వీట్లు పంచుకొని సంబురాలు నిర్వహించుకున్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో జాతీయ నాయకుడు భీమన్న, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై హర్షం

కొత్తకోట, ఆగస్టు 1: ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అమలు చేయాలని గురువారం సుప్రీం కోర్టులో తీర్పు ఇవ్వడం ఉమ్మడి జిల్లాల ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు మిషేక్ హర్షం వ్యక్తం చేశారు. మందకృష్ణ మాదిగ ప్రధాని నరేంద్రమోదీ వల్లే ఈ తీర్పు వెలువడిందని, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ శాసన సభలో తీర్మానం చేయడంతో ఈ ఫలితాన్ని సాధించడం సంతోషించదగ్గ విషయమన్నారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, ఆగస్టు 1: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గురువారం ఎమ్మార్పీస్ అధ్యక్షుడు మందకృష్ణమాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు సుందర్‌రాజు, మోశన్న, తిమ్మన్న, లక్ష్మన్న, తిమ్మన్న, యాకోబు, జమ్మన్న, ఇసాక్, పురుషోత్తం, అశోక్, తిమ్మరాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ సంబురాలు

అమరచింత, ఆగస్టు 1: ఎమ్మార్పీఎస్ నేతలు మండల కేంద్రంలో బీజేపీ నాయకులతో కలిసి పెద్ద ఎత్తున పటాకులు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. జిల్లా అధ్యక్షుడు విజయ్, బీజేవైఎం రాష్ట్ర నాయకుడు మేర్వరాజు, బీజేపీ నాయకులు శ్రీనివాసులుయాదవ్, అనిల్ ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ తీర్పు హర్షణీయం

అయిజ, ఆగస్టు 1 : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు రాముడు అన్నారు. గురువారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. .

తల్లిపాలే ముద్దు

ఆత్మకూరు, ఆగస్టు 1: డబ్బాపాలు వద్దు.. తల్లిపాలే ముద్దని ఆత్మకూరు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత అన్నారు. గురువారం ఆత్మకూరులోని 2, 5వ అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు ప్రారంభించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్ మండలంలో

మల్దకల్, ఆగస్టు 1: తల్లిపాల ప్రాముఖ్యతను వివరించి ఆపోహలను తొలగించాలని సీడీపీవో కమలాదేవి, వైద్యాధికారిణి స్వరూపారాణి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పల్లె దవాఖానలో తల్లిపాల వారోత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటస్వామి, సూపర్‌వైజర్ నాగరాణి, టీచర్లు లక్ష్మీరంగమ్మ, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు తల్లిపాలు పట్టించాలి

చిన్నంబావి, ఆగస్టు 1: అప్పుడే పుట్టిన పసిబిడ్డకు తల్లిపాలు పట్టించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆసియా అన్నారు. గురువారం మండలంలోని అమ్మాయిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఎండీడీవో రమణారావుతో కలిసి ప్రారంభించారు.

పెద్దమందడి మండలంలో..

పెద్దమందడి, ఆగస్టు 1: మండలంలోని బలిజపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం అంగన్‌వాడీ సిబ్బంది తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుధ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

అమరచింత, ఆగస్టు 1: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ మండల కార్యదర్శి రాజన్న డిమాండ్ చేశారు. ఆపార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం తాసీల్దార్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు రూ.10వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాసీల్దార్ షేక్‌చంద్‌పాషాకు అందజేశారు. కార్యక్రమంలో మాస్‌లైన్ నాయకులు రాజు, శామ్యూల్, కురుమన్న ఉన్నారు.

ప్రతి ఖాతాకు నామినీ ఉండాలి

పెద్దమందడి, ఆగస్టు 1: ప్రతి ఖాతాదారుడు తమ ఖాతాకు నామినీ ఉండేలా చూసుకోవాలని ఆర్బీఐ ఎల్డీవో పల్లవి పేర్కొన్నారు. గురువారం మండలంలోని వెలుగు కార్యాలయంలో ఏపీజీవీబీ మేనేజర్ జ్ఞానేశ్‌గౌడ్ అధ్యక్షతన ఆర్థిక, అక్షరాస్యతపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్బీఐ ఎల్డీవో మాట్లాడుతూ.. ఖాతాదారులు మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, సైబర్ సెక్యూరిటీ సేవలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డీఆర్డీవో ఉమాదేవి మాట్లాడుతూ.. బ్యాంకుల్లో తీసుకునే రుణాలను సకాలంలో చెల్లించి తిరిగి తీసుకోవాలని కోరారు. సదస్సులో ఆర్బీఐ ఎల్డీఎం కౌశల్ కిశోర్ పాండే, డీపీ ఎం బాషానాయక్, ఏపీఎం నాగమణి, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్స్ అరుణ్‌క్రాంతి, దక్షేశ్వర్‌రెడ్డి, ఎఫ్ఎల్సీ కౌన్సిలర్ సురేశ్‌రెడ్డి, ఎల్డీఎం ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు.

యువతి అదృశ్యం : కేసు నమోదు

ఉండవెల్లి, ఆగస్టు 1 : యువతి అదృశ్యంపై కేసు నమోదు చేసిన ఘటన గురువారం చోటు చేసు కున్నది. ఎస్సై శ్రీనివాస్ కథనం ప్రకారం మానవపాడు మండలం గోకులపాడు గ్రామానికి చెందిన బొయ మద్దిలేటి ఉండవెల్లి మండలం అలంపూర్ చౌరస్తాలో భార్య సరోజ ఇద్దరు కూతుర్లు, కుమారుడుతో కలిసి జీవిస్తున్నాడు. పెద్దకూతురు రేణుకను మానవపాడు మండలకేంద్రానికి చెందిన బోయ నాగన్న కుమారుడు అశోక్‌నాయుడుకు ఇచ్చి వివాహం జరిపించేందుకు కుటుంబ సభ్యులు మూడునెలల కిందట నిశ్చయించుకున్నారు. ఆర్థిక సమస్యల కారణంగా డిసెంబర్‌లో పెండ్లి చేస్తానని రేణుక తండ్రి మద్దిలేటి, అశోక్‌నాయుడు తండ్రి నాగన్న కుటుంబ సభ్యులకు వివరించారు. అశోక్‌నాయుడు బుధవారం రేణుక తండ్రి మద్దిలేటికి ఫోన్‌చేసి శ్రావణమాసంలో పెండ్లి జరిపించకపోతే ఇంట్లో నుంచి వెళ్లిపోయి పెండ్లి చేసుకుంటామని బెదిరించాడు. బుధవారం మధ్యాహ్నం 3గంటల సమయంలో బట్టలు ఉతుకుతున్న రేణుక ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఎక్కడా వెతికినా ఆచూకీ లభించకపోవడంతో రేణుక మద్దిలేటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

కేఎల్ఐ బ్రాంచ్ కెనాల్ పరిశీలన

వనపర్తి టౌన్, ఆగస్టు 1: కేఎల్ఐ ఖిల్లాఘణపురం బ్రాంచ్ కెనాల్‌ను గురువారం బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఒండ్రుతోపాటు పెద్దపెద్ద రాళ్లు అడ్డంగా ఇరుక్కుపోయాయని, రైతులు తొలగించేందుకు జేసీబీతో ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ నాయకుడు సాయిచరణ్‌రెడ్డి నాగర్‌కర్నూల్ ఎస్‌ఈతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. పరిశీలనలో మాజీ ఎంపీపీ కృష్ణనాయక్, మాజీ జెడ్పీటీసీ సామ్యానాయక్, నాయకులు ఉన్నారు.

భీమా కాల్వ పరిశీలన

పాన్‌గల్/వీపనగండ్ల ఆగస్టు 1: పాన్‌గల్, వీపనగండ్ల మండలాల్లోని భీమా కాల్వను గురువారం భీమా ఈఈ కేశవరావు, డిప్యూటీ ఈఈ కిరణ్‌కుమార్ పరిశీలించారు. కాల్వ వెంబడి తిరుగుతూ సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాల్వలో పేరుకపోయిన మట్టి పూడిక తీత పనులు, జమ్మును తొలగించాలని పలువురు రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని సీపీఎం మండల నాయకులు సూర్యవంశంరాము అధికారులకు వినతిపత్రం అందజేశారు. భీమా ఏఈ దేవరాజు, రైతులు పాల్గొన్నారు

రోడ్డుప్రమాదంలో యువకుడు మృతి

పెబ్బేరు, ఆగస్టు 1: పెబ్బేరుకు సమీపంలోని జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. పెబ్బేరుకు చెందిన మధు (20) తోమాలపల్లె నుంచి పెబ్బేరుకు బైకుపై వస్తుండగా.. గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిప్రసాదరెడ్డి తెలిపారు..